విషయము నంబరు :- 744

ప్లానింగు - వుడా - గృహనిర్మాణ పథకములు పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ - న్యూఢిల్లీ వారి ఋణ సహాయముతో ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ అభివృద్ధి సంస్థ ద్వారా బొట్టువానిపాలెం వద్ద 1989-90 సంవత్సరమునకు ఆర్థిక బలహీనవర్గములకు శాశ్వత గృహనిర్మాణ పథకమును ఆమోదించుట గురించి.

- - - -

ఎజెండా నోటు :-

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారు పట్టణ గృహనిర్మాణ అభివృద్ధి సంస్థ, న్యూఢిల్లీ వారి ఆర్థిక ఋణ సహాయముతో జాతీయ రహదారికి ఇరువైపుల నున్న అక్రమదారులు మరియు ఆర్థిక బలహీనవర్గము వారికి 1000 గృహములు నిర్మించుటకు తలపెట్టినది. కాని యీ మధ్య కాలములో ఆ ప్రతిపాదనలను 1000 యూనిట్లనుండి 149 యూనిట్లకు తగ్గించి లబ్ధి చెల్లించిన వారికి మాత్రమే గృహములు నిర్మించిరి.

ఇప్పుడు నగరాభివృద్ధి సంస్థ, 11.77 హెక్టార్ల విస్తీర్ణములో హడ్కో వారి ఋణసహాయముతో ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ ద్వారా 600 గృహ నిర్మాణ పథకము రెండవ దశ క్రింద బొట్టువాని పాలెము వద్ద చేపట్టుటకు ప్రతిపాదించినది. సదరు స్కీము యొక్క వివరములు ఈక్రింద ఈయబడినవి.

| వరుస నం. | పథకము పేరు | కేటగిరి. | మొత్తము యూనిట్లు | ప్రతిపాదించిన ప్రాజెక్టు వ్యయము మొత్తం. | హడ్కో వారినుండి కోరనున్న ఋణము. |
|---|---|---|---|---|---|
| 1. | బొట్టువానిపాలెము ఆర్థిక బలహీన వర్గముల గృహ నిర్మాణ పథకము. | ఆర్థికంగా బలహీన వర్గముల గృహ సముదాయము. | 600 | రూ.90.00 లక్షలు. | రూ. 64.20 లక్షలు. |

పై ప్రాజెక్టుయొక్క మొత్తం అంచనా వ్యయము భూఅభివృద్ధి మరియు బిల్డింగు ఖర్చుతో కలసి రూ. 90.00 లక్షలు. అందులోండి రూ. 64.20 లక్షలు హడ్కో ఋణ సహాయము పొందుటకు ప్ర[illegible]దించిరి. మిగిలిన సొమ్ము ప్రభుత్వము వారు ఒక్కొక్క రికి యింటికి రూ.1,000/- ల చొప్పున రాయితీలనుండి మరియు లబ్ధిదారుని చెల్లించవలసిన రూ.300/- లు కంట్రిబ్యూషన్ నుండి సమకూర్చుటకు నిర్ణయించిరి. తదుపరి వ్యయమును అభివృద్ధి పనులక్రింద ప్రభుత్వము వారినుండి 18.00 లక్షల గ్రాంటు పొందుటకు ప్రణాళికలు తయారు చేయడ మైనది.

పై పథకమునకు సంబంధించిన ప్రాజెక్టురిపోర్టులు, ఋణపత్రములు అంచనా వివరములు ఆంధ్రప్రదేశ్ ~~గృహ~~ గృహనిర్మాణ అభివృద్ధి కార్పొరేషను కు అందచేయబడును.

కావున పై పథకము ఆమోదించుటకుగాను నగరాభివృద్ధి సంస్థ ముందుంచడ మైనది.

744 Approved the project for construction of 600 E.W.S. Houses in Bottavanipalem with an outlay of Rs.90.00 lakhs including proposed HUDCO loan of Rs.64.20 lakhs.

12/5/89.